01ATP26_01ATP26.qxd 27-06-2023 PM 11:01 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 28 జూన్ 2023 పేజీలు : 04

ప్రతి ఒక్క ఇంటిని సర్వే చేయండి..

- జగనన్న సురక్షను తనిఖీ చేసిన కలెక్టర్

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ యం.గౌతమి

ఆత్మకూరు జూన్ 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని సనప గ్రామంలో మంగళవారం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ యం.గౌతమి ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామంలో గల లబ్దిదారుల దగ్గరికి వెళ్ళి జగనన్న సురక్ష ద్వారా అందించే సేవలను ఉచితంగా అందజేస్తూన్నారా అని అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఒక్క ఇంటిని సర్వే చేయాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా,లేదా అని తెలుసుకోవాలని,నూరు శాతం పిల్లలను పాఠశాలకు వెళ్ళే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలుపై ఆరాదీశారు.సంక్షేమ పథకాలుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అబ్ది పొందేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు.అర్హులైన వారికి పథకాలు వర్థించకపోతే,ఏ కారణం చేత వర్తించలేదో లబ్దిదారులకు తెలియజేయాలన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలపై అడిగి తెలుసుకుకొనగా కొంత మంది ఏడాది నుంచి తన ఇంటి నిర్మాణానికి సంబంధించి ఉపాధి బిల్లు అందలేదని కలెక్టర్ దృష్టికి తీసుకొనిరాగా స్పందించిన కలెక్టర్ యం.గౌతమి ద్వామా పీడీతో కలెక్టర్ ఫోన్లో మాట్లాడి బిల్లు ఎందుకు అందలేదని అడిగి తెలుసుకొని,బిల్లు అందేలా చేయాలని అదేశించారు.అనంతరం గ్రామస్తులు స్మశాన వాటిక సమస్యాత్మకంగా ఉందని పరిష్కార మార్గం చూపాలని కోరుగా దీనికి స్పందిస్తూ సమస్యను వెంటనే పరిష్కారించాలని ఆర్డీఓ మధుసూదన్‌ను అదేశించారు. ఆగష్టు నెలకు కొత్త పెన్షన్లు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షర్మిళ,ఎంపిడిఓ విజయప్రసాద్, ఆగ్రికల్చర్ జిల్లా అధికారి రఘునాథ్, ఈఓఆర్డీ దామోదర్‌రెడ్డి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం కింద ఇంటింటికీ వెళ్లాలి

- సర్వీసుల నమోదు మరింత పెంచాలి - సత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వెలగమాకులపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సోమందేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం కింద సర్వీసులనమోదు మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ పిఅరుణ్‌బాబు ఆదేశించారు. మంగళవారం మండలం లోని వెలగమాకులపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తిక్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాలెంటీర్ల సర్వేనుపరిశీలించారు. అధికారులు, గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ.. సచివాలయం పరిధిలో వాలెంటీర్లు ఇంటింటికీ కచ్చితంగా తిరగాలన్నారు. రిక్వెస్టులు ఇక్కడ తక్కువగా ఉన్నాయని, రిక్వెస్టులను మరిన్ని పెంచాలన్నారు. అర్హత ఉన్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే, అలాంటి వారికి లబ్ది చేకూర్చాలని, ఆగస్టులో ఇచ్చే దైవార్షిక నగదు పంపిణీలో పథకాల లబ్ది అందేలాచర్యలు తీసుకోవాలన్నారు. గజన్న సురక్ష కార్యక్రమంలో అందే సేవల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఇంటింటా తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో అందుబాటులో ఉంటారని, మధ్యాహ్నం వేళల్లో పొలం పనులు, ఇతర పనులకు వెళ్తూఉంటారని, అందువల్ల ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటింటికీ వె ళ్లి జగనన్న సురక్ష పథకంను పూర్తి చేయాలన్నారు. గ్రామంలో హౌస్ హోల్డ్ సర్వే 660 పూర్తి చేయగా సర్వీసుల నమోదు ఎక్కువగా జరగలేదని, మరిన్ని సర్వీసులను నమోదు చేయాలన్నారు. ఇటింటికీ వెళ్లనప్పుడు వారితో స్నేహభావంతో మాట్లాడాలని ప్రభుత్వం ఉచితంగా అందించే 11 రకాల సేవలను ఇంటింటా తెలియజేయాల న్నారు. గ్రామంలో క్యాంపు జరిగే తేదీని అందరికీ తెలియజేయాలన్నారు. నవరత్నాలు పథకాలలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక, వైఎస్ఆర్ రైతు భరోసా, సున్నా వడ్డీ విద్యా కానుక, విద్యాదీవెన, వసతి దీవెన, వైఎస్ఆర్ చేయూత, అమ్మఒడి, కాపునేస్తం, వాహన మిత్ర తదితర పథకాల గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, తహశీల్దారు సురేష్, ఎంపిడిఓ నాగరాజురావు, ఎంపిపి గంగమ్మ, వెంకటరత్నం, సర్పంచు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి ఉత్తర్వులు లేకుండా

ప్రిన్సిపాల్స్‌కు వార్డెన్ల బాధ్యతలు...!

- వార్డెన్ల నుంచి బలవంతంగా బాధ్యతలు అప్పగించిన ఉన్నతాధికారులు
- గత కొన్ని రోజులు పోస్టింగ్ లేక గాల్లో వార్డెన్లు
- ఇబి గిరిజన రెసిడెన్షియల్ స్కూల్స్‌లోని ప్రస్తుత పరిస్థితి - కోర్టును ఆశ్రయించిన వార్డెన్లు

అనంతపురం న్యూటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

ఒక ప్రభుత్వ ఉద్యోగి ఎలాంటి బాధ్యతలు స్వీకరించడానికైనా, అప్పగించడానికైనా ప్రభుత్వ ఉత్తర్వులు ఖచ్చితంగా ఉండాలి. కానీ ఎలాంటి ఉత్తర్వులు లేకుండానే వార్డెన్ల నుంచి తమ బాధ్యతలను ప్రిన్సిపాల్స్‌కు అప్పగించారు. ఆ వార్డెన్లకు గత కొన్ని రోజులుగా ఎలాంటి పోస్టింగ్ ఇవ్వకపోవడంతో కోర్టును ఆశ్రయించారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖలో అనంతపురం గర్ల్స్, ఉరవకొండ బాయ్స్, కదిరి గర్ల్స్, కదిరి బాయ్స్, పెనుకొండ గర్ల్స్ రాగులపాడు బాయ్స్, బుక్కరాయ సముద్రం బాయ్స్, గోరంట్ల గర్ల్స్, కళ్యాణదుర్గం బాయ్స్ హాస్టల్స్‌ను రెసిడెన్సియల్ పాఠశాలలుగా మార్పు చేస్తూ ప్రభుత్వం జీవో నెం:17ను విడుదల చేసింది. ప్రిన్సిపాల్ అకడమిక్, హెల్త్ చూసుకోవాలని, వార్డెన్ డైట్, క్లినింగ్ చూసుకోవాలని జీవోలో స్పష్టంగా వుంది. అయితే ఆ రెసిడెన్సియల్ స్కూల్స్‌లోని వార్డెన్ల బాధ్యతలను 2023-24 విద్యాసంవత్సరం పునఃప్రారంభం నుంచి తొలగించి ప్రిన్సిపాల్స్‌కు అప్పగించాలని

మిగతా 3లో...

మాంచో ఫెర్రర్ మరియు అన్నే ఫెర్రర్‌లచే అనూషకు సన్మానం

అనూషను సన్మానిస్తున్న అన్నే ఫెర్రర్

అనంతపురం,క్లాక్‌టవర్ జూన్ 27,ప్రభాతవార్త

అనంతపురం ఆర్డీటీ కార్యలయం నందు మంగళవారం నార్పల మండలం బండ్లపల్లి గ్రామానికి చెందిన బి.అనూషను మాంచో ఫెర్రర్ మరియు అన్నే ఫెర్రర్‌లు సత్కరించారు.ఇటివల హాంకాగ్‌లో జరిగిన అసియా కప్‌లో భారతదేశ అండర్-23 వర్ధమాన హాహిళల జట్టుకు ప్రాతినిధ్యం వహించింది.ఈ సందర్భంగా ఆర్డీటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నే ఫెర్రర్ మాట్లాడుతూ అనూష అనంతపురం రూరల్‌లో చాలా మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు.తనను తాను నిరూపించుకొని అనంతపురం జెండాను ఉన్నతంగా నిలిపారు.ప్రొగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ మాట్లాడుతూ అనూష మొదటి నుంచి త్వరగా నేర్చుకునేదని,ఇప్పుడు ఆమె అనంతపురం గర్వించదగినదని మరియు అమెకు జ్ఞాపికను అందజేసి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.విశాల్ ఫెర్రర్ మహిళా సాధికారత,ఆర్డీటీ డైరెక్టర్ మాట్లాడుతూ అనూష చాలా ప్రొఫెషనల్‌గా కనిపిస్తోందని మరియు అండర్-23 ఇండియా టీమ్‌కు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందనీ,ఆమె కేరీర్ చాలా దూరం వేళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీసీఏ అధ్యక్షుడు పి.ఎల్.ప్రకాష్‌రెడ్డి,సెక్రటరీ కె.మధు ఆచారి.కొశాధికారి షబ్బర్ అహ్మద్,జాయింట్ సెక్రటరీ భీమలింగారెడ్డి,ఆర్డీటీ చైర్మన్ తిప్పేస్వామి,మాజీ ఫస్ట్‌క్లాస్ ప్లేయర్ కే.ఎస్.షహబుద్దీన్,బీసీసీఐ లెవల్ 2 కోచ్ ఎం.శ్రీనివాసరెడ్డి, అనంతపురం మండల క్రికెట్ అసోసియేట్ కార్యదర్శి టి.వి.చంద్రమోహన్‌రెడ్డి, బత్తలపల్లి మండల క్రికెట్ అసైన్ అధ్యక్షుడు హెచ్.రవికాంత్, ఈసీ సభ్యుడు మహమ్మద్ రఫి,కోచ్‌లు పి.శర్మన్ వలి,ఆర్, కుమార్,ప్రవీన్ కుమార్,ఎస్ అండ్ సి బోమ్మన్న,అనూష సోదరుడు నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొని,అనూషకు శుభాకాంక్షలు తెలిపారు.

అనూషను అభినందిస్తన్న మాంచో ఫెర్రర్, విశాల్ ఫెర్రర్

చెరువు చెదురుతోంది....ఊరు బెదురుతోంది..!

- రాయల"చెరువును చుట్టుముట్టిన చెదలు"
- పదేళ్లుగా పీడిస్తున్న అక్రమం..చోద్యం చూస్తున్న యంత్రాంగం..!

నాటి పాలకుల దూరాలోచనకు నిదర్శనం ఈ చెరువు

తాడిపత్రి,జూన్ 27,ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండల పరిధిలోని రాయలచెరువు చెరువు 500 ఏళ్ల కిందట నిర్మితమై 520.2 ఎకరాల్లో విస్తరించి స్థానికులకు జల వరప్రదాయినిగా విరాజిల్లుతోంది. ఒకప్పుడు 65 ఎంసీఎఫ్‌టీ(0.065 టీఎంసీ)ల నీటి సామర్థ్యంతో 647 ఎకరాల ఆయకట్టుకు ఆయువు పోస్తూ చుట్టూ 291.44 చ.కి.మీ. పరిధిలో నీటి లభ్యతకు ఆధారమైన ఈ చెరువును నేడు అక్రమాలు, ఆక్రమణలు, ఘనుల తవ్వకాలు అనే చెదలు పట్టి పీడిస్తోంది. అధికారాన్ని అడ్డం పెట్టుకొని మట్టిని మింగేస్తున్న నాయకులు, చట్టాల్లోని లొసుగుల సాకుతో చెరువుకు సమీపంలో తవ్వకాలు చేపడుతూ చెరువు ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న అక్రమార్కులు, అధికారుల చేతివాటంతో చెరువుకు సమీపంలో పట్టాలు పొంది చెరువును,చెరువు మరకట్టలను ఆక్రమించుకుంటున్న ఆక్రమణదారులు చెరువును చుట్టుముట్టి చెదరగొడుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారు.

చెరువును తోడేస్తున్న మట్టి తోడేళ్లు..!

గత ప్రభుత్వంలో కొన్ని తోడేళ్ల రూ. 4 కోట్ల విలువైన మట్టిని తోడేశాయి. ఆ క్రమంలో రెండు వర్గాలు పోటీపడటంతో చెరువు మట్టిలోని అక్రమాలు జనం నోళ్లలో బాగా నానాయి. మేమేం తక్కువ తినలేదంటూ ప్రస్తుత ప్రభుత్వంలోని చిన్నతోడేళ్లు కూడా మట్టిని ఓ మోస్తరుగా తోడేశాయి. ఎవరికి వారు యమునా తీరే అన్నట్లు అధికారాన్ని అడ్డంపెట్టుకొని చెరువు మట్టిని వ్యాపారంగా మార్చుకొని జేబులు నింపుకోవడంలో ఉన్న శ్రద్ధ చెరువు అభివృద్ధిపై చూపడం లేదని జనం గగ్గోలు పెడుతున్నారు. ఈ మట్టి తవ్వకంతో పాటు చెరువులోని చెట్ల కలపను కూడా అమ్ముకొని కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. 520 ఎకరాల్లోని చెరువు మట్టి, చెట్ల కలప,చేపల పెంపకం అక్రమార్కులకు వక్రమార్గంలో పదేళ్లుగా జేబులు నింపుతూనే ఉన్నాయి. వీటిని అరికట్టాల్సిన సంబంధిత అధికారులు వంత పాడుతూనే ఉన్నారు.

నిబంధనల లొసుగులతో గ(ఘ)నుల తవ్వకాలు..!

ఏ నాయకులు చూసినా మట్టినే మేస్తున్న వైనం

చెరువుకు పరిమిత దూరంలో తవ్వకాలు జరుపుకోవచ్చనే గనుల శాఖ నిబంధనలను సాకుగా చేసుకొని చెరువుకట్టకు ఒకవైపు దడిని, మరకట్టకు ఒకవైపు దడిని చిధ్రం చేసేస్తున్నారు. ఇక చెరువు నిండితే మరవపొంగి పొర్లే నీటి ఉధృతిని ఆపడానికి కొత్తచెరువుకు కట్టిన మరకట్టకు కూడా అధికారులు పట్టాలిచ్చారనే సాకుతో ఆ మరకట్టను కూడా తోడేస్తున్నారు. చెరువుకు అత్యంత సమీపంలో

మిగతా 3లో...



చెరువుకు చేరువలో సాగుతున్న తవ్వకాలు, నిర్మాణాలు

పరిటాల కుటుంబం ఆరోపణలు సరికాదు

-వీధిలైట్లు వేయించడం కాదు -బస్సుయాత్రలో ముందు మీ బస్సుకు డీజిల్ పట్టించుకోండి
-అది బస్సు యాత్ర కాదు తుస్ యాత్ర -మాజీ మంత్రి పరిటాల సునీత కుటుంబంపై నిప్పులు చెరిగిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 27 ప్రభాతవార్త

మైనింగ్ దొంగలు మీరే..ఉపాధి హామీ దొంగలు మీరే..నీరు - చెట్టు దొంగలు మీరు..ప్రాజెక్టుల దొంగలు మీరే, రియల్ ఎస్టేట్ పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమించింది మీరు..మాజీ సైనికుల పేరుతో ప్రభుత్వ భూములు దోచుకుంది మీరే..దోపిడికి బ్రాండ్ అంబాసిడర్ మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల కుటుంబం చేసిన ఆరోపణలు సరికాదని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నిప్పులు చెరిగారు. మంగళవారం అనంతపురంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మేము ఎక్కడా ఆశపడకుండా స్వార్థం లేకుండా గొప్పగా బతకాలనే ఆలోచించకుండా నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. ఈ రోజు కూడా అద్దె ఇంటిలో వుంటున్నామన్నారు. కోట్ల రూపాయలు సంపాదించి, దాతలు ఇచ్చింది ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామన్నారు. మా చిత్తశుద్ధిని శంకించాలని చూస్తే భగవంతుడే మీకు శిక్ష వేస్తారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఇంటికి వాలంటీర్లను పంపించి సమస్యలు తెలుసుకుని టోకెన్లు కేటాయించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. జూలై 1 నుండి 30వరకు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నుండి జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు క్యాంపులు నిర్వహించి అక్కడికక్కడే టోకెన్లు వారిగా పిలిపించి సమస్యలను బట్టి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 84 సచివాలయాల పరిధిలోని 252 మంది సచివాలయాల కన్వీనర్లు 3224 గృహసారథులతో ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిటాల సునీత చేపట్టిన బస్సుయాత్ర పేరూరుకు వెళ్లిన సందర్భంలో వీధిలైట్లు వెలగడం లేదు మేము వీధిలైట్లు వేయిస్తామని చెప్పారు వీధిలైట్లు వేయించడం కాదు బస్సు యాత్రలో ముందు మీ బస్సుకు డీజిల్ పట్టించుకోండన్నారు. బండమిందపల్లికి 8 కోట్ల రూపాయలు ఖర్చు చేసి కాలువ తీసుకొచ్చామని చెబుతున్నారు, ఆ కాలువకు కోటి రూపాయలు కూడా ఖర్చు కాదు. అలాంటి కాలువను మేము 80 కిలోమీటర్ల మేర తవ్వి పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చాం . ప్రభుత్వం నుండి రూపాయి తీసుకోలేదు. గంగలకుంట, లింగనపల్లి, గొందిరెడ్డిపల్లి గ్రామాల చెరువులకు పిఎబిఆర్ కుడికాలువ నుండి లింకు కెనాల్‌కు తీసుకొచ్చి నీటిని ఇచ్చాం. చెర్లోపల్లి ప్రాంతంలో ఆరు చెరువులకు సంబంధించి కాలువలు తవ్వించాం. హంద్రీనీవా నుండి 7 కిలోమీటర్ల కాలువను తీసుకొచ్చి బోగినేపల్లి డ్యాం నీళ్లించి దాదాపు 3700 ఎకరాల ఆయకట్టును సాగులోకి తెచ్చాం. వీటికి ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి తీసుకోలేదు. నేనైతే బండమీదపల్లి చెరువుకు రూపాయి తీసుకోకుండా నీరు తెచ్చేవాడినని మీ తమ్ముడు 8 కోట్లు దోచుకున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు. ఎమిగోస్ అనే సంస్థను ప్రభుత్వం తీసుకొచ్చింది. అధికారికంగా మట్టిని తరలించే వారి నుండి ఈ సంస్థ రాయల్టీ వసూలు చేస్తుంది. పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చేందుకు 803 కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచినావ్ కమీషన్లు కొట్టావ్ ఆ లెక్కన ఎన్నికల్లో ఖర్చు చేశావు. ఒక రూపాయి ఎవరికి భూసేకరణ డబ్బు ఇవ్వలేదు. అదే పేరూరు డ్యాంకు మేము ప్రభుత్వం నుండి రూపాయి తీసుకోకుండా నీళ్లు తీసుకొచ్చాం. రాప్తాడు నియోజకవర్గమే కాదు పెనుకొండ, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాలతో పాటు పావగడ ప్రాంతాల్లో అనేక గ్రామాల్లో భూగర్భజలాలు పెరిగాయి. ఇది మా రాజన్న, జగనన్న ఇచ్చిన హామీని నెరవేర్చే కార్ యక్రమం. 20 కోట్ల రూపాయల విలువైన ఆస్తిని ప్రజలకు అప్పగించాం. కరోనా సమయంలో నువ్వు ఎక్కడ వున్నావ్ హైదరాబాద్‌లో కూర్చుని జూమ్ కాన్ఫరెన్స్‌లు పెట్టుకున్నావు అదే సమయంలో మేము ప్రజలతో వున్నాం, వారికి అండగా నిలబడి దాదాపు 4 కోట్ల రూపాయల ఖర్చు పెట్టాం. నువ్వు నియోజకవర్గమంతా కూడా 1200 ఇళ్లు తీసుకొచ్చావు, మేము ఇప్పటికే 17 వేల ఇళ్లను తీసుకొచ్చారు. మరో 10 వేల ఇళ్లను ప్రభుత్వాన్ని కోరాం . నిస్వార్థంగా మేము పనిచేస్తుంటే నువ్వు గుట్టలవద్దకు వెళ్లి సెల్ఫీలు తీసుకుంటున్నావు, జాకీ దొంగలు మీరు కాదా ఆ రోజు నువ్వు మంత్రివి కదా లోకేష్ పరిశ్రమల శాఖామంత్రి కదా మీరెందుకు తీసుకరాలేదు. 140 కోట్ల రూపాయల విలువ చేసే భూములను 3 కోట్లకు దోచిపెట్టారు. తక్కిన సొమ్మంతా ఎవరి జేబుల్లోకి పోయింది. నా పేరుతో కలిగిన స్టిక్కర్లు అది కూడా 2022లో గడువు ముగిసిన స్టిక్కర్లను జిరాక్స్ చేయించుకుని ఎవరో ఆకతాయిలు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పరిటాల రవీంద్ర కార్మికశాఖ మంత్రిగా వున్న సమయంలో రామగిరి బంగారు గనులు మూసివేశారు, నేను ఎమ్మెల్యే అయిన తరువాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి అనేకమార్లు తీసుకెళ్లా మంత్రి పెద్దిరెడ్డి కేంద్రంతో మాట్లాడి టెండర్లు పిలుచుకునేందుకు అనుమతులు తెచ్చారు. ఇందులో భాగంగా టెండర్లు పిలిచారు. మైనింగ్‌ను గుర్తించారు. ఇప్పటికే పాస్పర్టైవ్ మైనింగ్ ప్రారంభమైందని ఆయన తెలిపారు.

ఆరోగ్యంపై జాతీయ సర్వే

ఆరోగ్య సర్వే నిర్వహిస్తున్న సిగ్మా సర్వే బృందం

డి.హిరేహాళ్ జూన్ 27 ప్రభాతవార్త : కుటుంబ ఆరోగ్యంపై జాతీయ స్థాయి ఇంటింటి సర్వే డి.హిరేహాళ్ మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామంలో నిర్వహించారు. మంగళవారం డి.హిరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిగ్మా రీసెర్చి కన్సల్టెన్సీ ఏజెన్సీ బృందం ఆయా కుంటుంబాలను విచారించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి చిన్నారులకు, గర్భవతులకు క్రమం తప్పకుండ టీకాలు అందుతున్నాయ లేదా, కుటుంబ నియంత్రణ, మాతా-శిశు సంరక్షణ లాంటి ఆరోగ్య పరమైన పలు అంశాలపై విచారించి సర్వే నిర్వహించారు. పిహెచ్‌సీ వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరవ విడత జాతీయ కుటుంబ సర్వే జరుగుతున్నట్లు ఆయన వివరించారు. సర్వే బృందం సర్వే ద్వారా సేకరించిన వివరాల నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తారని వైద్యాధికారి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ జె.రాజశేఖర్, సూపర్‌వైజర్లు శాంతకుమారి, హెల్త్ అసిస్టెంటు శివకుమార్, ఎంఎల్‌హెచ్‌పీ మల్లిక, ఎఎన్ఎం శ్రావణి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఆదర్శనీయం

సన్మాన సభలో మాట్లాడుతున్న సర్పంచి సుదర్శన్‌రెడ్డి

డి.హిరేహాళ్ జూన్ 27 ప్రభాతవార్త : ఉపాధ్యాయ వృత్తి గౌరవానికి, సేవకు నిదర్శనమైనదని సమాజంకు ఆదర్శనీయమైనదని సోమలాపురం సర్పంచి సుదర్శన్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం సోమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు, బదిలీపై ఇక్కడికి విచ్చేసిన ఉపాధ్యాయ బృందంకు ఆత్మీయ సన్మాన సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్య అథితిగా పాల్గొన్న సర్పంచి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులను ఎంతో గౌరవంగా చూస్తారని ఉపాధ్యాయులు అంంతే బాధ్యతతో మెలిగి విద్యార్థులు ఉత్తమ విద్యార్థులుగా ఉన్నత శిఖరాలకు వెళ్ళేలా చేయూత నివ్వాలన్నారు. చిన్న ఉద్యోగి స్థాయి నుండి రాష్ట్రపతి స్థాయి వరకు వెళ్తారంటే అది కేవలం ఉపాధ్యాయుల సార్తకతకు నిదర్శనమని ఆయన తెలిపారు. పాఠశాల నుండి బదిలీ అయిన ఉపాధ్యాయ బృందం బదిలీపై ఈ పాఠశాలలో విధుల్లో చేరిన ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ఉత్తమ విద్యార్థులగా తీర్చిదిద్ది తల్లిదండ్రులు ఇతరుల మన్ననలు పొందాలని ఆయన సూచించారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఓబులేషు, ఉపాధ్యాయులు శ్రీకాంత్, మెంకటరమణ, జనమంజుల, మహాలక్ష్మి, కెదారేశ్వర, పి,డి. మంత్రయాదవ్ లను సన్మానించి తేనేటి విందు ఇచ్చారు.

ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ నిర్వహించుకోండి

మాట్లాడుతున్న ఎస్ఐ మునీర్‌అహ్మద్

లేపాక్షి, జూన్ 27 ప్రభాతవార్త : ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలని లేపాక్షి ఎస్ఐ మునీల్ అహ్మద్ పేర్కొన్నారు. మండల కేంద్రం లేపాక్షిలోని పోలీసుస్టేషన్ ఆవరణలో మంగళవారం ఎస్ఐ అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు ముస్లింలతో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలకు తావులేకుండా ఘర్షణ వాతావరణం లేకుండా స్నేహబావంతో పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. సిఐ వేణుగోపాల్ మాట్లాడుతూ హిందూ, ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో కలిసి మెలిసి వుండాలన్నారు. తహశీల్దార్ బాబు మాట్లాడుతూ ఎలాంటి ఉద్రేకాలకు లోనుకాకుండా బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలని హితవు పలికారు. పండుగ రోజున ప్రధాన రహదారుల్లో ఎలాంటి సమస్యలు సృష్టించరాదని వారికి సూచించారు. ఈ సమావేశంలో వైస్ఎంపిపి అంజనరెడ్డి, సర్పంచు ఆదినారాయణ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులదోపిడి అరికట్టాలి

- విద్యా సంస్థల కొమ్ము కాస్తున్న విద్యాశాఖ అధికారులు

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివ

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు శివ తదితరులు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 27 ప్రభాతవార్త : పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ద్యక్షులు బంగి శివ, ఉపాధ్యక్షుడు వంశీ మాట్లాడుతూ.. కళ్యాణదుర్గంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫీజుల పేరుతో దోపిడి చేస్తున్నారు. ప్రధానంగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాం, పేరుతో వేలాది రూపాయలు పెట్టి విద్యార్థుల తల్లిండ్రుల నుంచి డబ్బులను పీక్కుంటున్నారు. అడ్మిషన్ చేయించకముందు ఓ ఫీజు చెప్పి జాయిన్ అయ్యాక ఫీజులను పెంచుతూ తల్లిదండ్రులను వేదిస్తున్నారు. అలాగే స్కూల్ బస్సులను ఫిట్ నెస్‌లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గతంలో కూడా స్కూల్ బస్స ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే అధికారులు స్పందించి నామమాత్రపు చర్యలు చేపట్టారు తప్ప శాశ్వతంగా పరిష్కారం చూపడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యా సంస్థలలో నోటీస్ బోర్డు ఫీజుల వివరాలు తెలియజేసి అధిక ఫీజులను పెట్టిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

చైతన్య రథయాత్రను జయప్రదం చేయండి

బొమ్మనహాళ్, జూన్ 27 ప్రభాతవార్త : రాయదుర్గం నియోజకవర్గంలో కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగే భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథయాత్రను జయప్రదం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ బలరామిరెడ్డి కోరారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ..రాయదుర్గం, కణేకల్లు ప్రాంతాల్లో బుధవారం భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర వస్తున్న నేపథ్యంలో, మాజీ మంత్రి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. వారితోపాటు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేషులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మాలపాటి ధనుంజయ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ మండల కన్వీనర్ చలపతి, పార్లమెంట్ తెలుగు రైతు అధికార ప్రతినిధి ఎస్‌కె నాగరాజు, మండల తెలుగు యువత రైతు అధ్యక్షులు రాము, నాయకులు అప్పారావు, రాయదుర్గం నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగం సభ్యులు కావలి ప్రభాకర్, నాయకులు అప్పారావు, పయ్యావుల మోహన్, ఉద్దేహాల్ నవీన్, గ్యాస్ గోవిందు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నారా చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీను గెలిపించుకుందాం

- ఉమామహేశ్వర నాయుడు


మాట్లాడుతున్న టీడీపీ నేత ఉమామహేశ్వరనాయుడు

కార్యక్రమానికి హాజరైన టీడీపీ నేతలు

కుందుర్పి, జూన్ 27 ప్రభాతవార్త : మన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తిరిగి పార్టీని అధికారం తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని మంగళవారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు పిలుపునిచ్చారు. కుందుర్పి మండల కేంద్రశివారుల్లోని శీగలపల్లి గ్రమం వద్ద భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రారంభమైన బస్సు యాత్ర సందర్భంగా ఉమామహేశ్వరనాయుడు బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం ఆదోగతిపాలయిందని తిరిగి పార్టీనాయకులంతా సమిష్టిగాపనిచేసే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేసుకునే వరకు శ్రమిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బారి ఎత్తున కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్ నీలమయ్య

మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ నీలమయ్య

శెట్టూరు, జూన్ 27 ప్రభాతవార్త : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం మండల పరిధిలోని కైరేవు, పెరుగు పాలెం గ్రామ, గ్రామ సచివాలయం కార్యక్రమానికి పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్ నీలమయ్య, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో జులై 1 నుంచి గ్రామ/వార్డు సచివాలయాల వద్ద జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నామని డిప్యూటీ కలెక్టర్ తెలిపారు. మండలంలో అర్హత ఉన్నా కూడా ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి జగనన్న సురక్ష క్యాంపుల్లో ఎలాంటి రుసుము వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి జులై 25వ తేది వరకు రెండు బృందాలుగా ఈక్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆదాయం, కులం, పుట్టిన తేది ద్రువపత్రాలు, కొత్త రేషన్‌కార్డులు, ఆధార్‌కు బ్యాంకు లింకేజీ, ఆధార్‌కార్డుల్లో మార్పులు వంటి సేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఫణికుమార్, డిప్యూటీ తహశీల్దారు మహేశ్వర్‌రెడ్డి, ఎంపిడిఓ మైథిలి, యుఆర్‌డి రఘురామరాజు, పంచాయితీ కార్యదర్శులు రుద్రన్న, రామాంజినేయులు, వీఆర్ఓలు వీరేష్, గ్రామ వాలెంటీర్లు సచివాలయ సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.

ఛేంజ్ ఫర్ సొసైటీ టీం సాయం అందించిన వారికి పురస్కారాలు

ఛేంజ్ ఫర్ సొసైటీ టీం సభ్యులు

రాయదుర్గం, జూన్ 27, ప్రభాతవార్త: ఛేంజ్ ఫర్ సొసైటీ టీం సాహాయ సహకారాలు అందించిన సమాజ సేవకులకు పురస్కారాలు అందివ్వనున్నట్లు ఈ కమిటీ పేర్కొంది.ఈ సొసైటీ నాలుగవ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఆగస్టు 20వ తేదిన సమాజ సేవకులకు పురస్కారాలు అందజేయాలని ఛేంజ్ ఫర్ సొసైటీ టీం కమిటీ నిర్ణయించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాకు అనునిత్యం తోడుగా నిలిచి,మారక్త అవసరాలు తెలిసిన వెంటనే స్పందించి మా ప్రాంత రోగులకు,ప్రమాద భాదితులకు,ఆపరేషన్ నిమిత్తం దూర ప్రాంతాల ఆసుపత్రుల్లో వైద్యం కోసం వెల్లిన ప్రతి ఒక్కరికి మాపై అభిమానంతో మాకు సాయంగా నిలచిన,తెలంగాణ,కర్ణాటక,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సమాజ సేవకులకు పురస్కారాలు అందజేస్తామని,తొందలో ఈ పురస్కారాలకు సంబందించిన పొడేషన్ అధినేతల వివరాలు తెలియజేస్తు ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు.మిగిలిన వారు 9966469198,9398660804 ఈ నెంబర్‌లకు మీ యేక్క కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు పంపించి మీ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఆర్థిక అక్షరాశ్యతపై రైతులకు అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాయదుర్గం,జూన్ 27,ప్రభాతవార్త: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచన మేరకు వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోని కణేకల్లు రోడ్డు ప్రాంతం నందు ఉన్న ఆర్థిక అక్షరాశ్యత కేంద్రంలో మంగళవారం రైతులకు ఆర్థిక అక్షరాశ్యత పైన అవగాహన కార్యక్రమం ఆర్థిక అక్షరాశ్యత కౌన్సిలర్ నారాయణస్వామి నిర్వహించారు.ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ హరికృష్ణ యాదవ్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన క్రింద జీవీత ప్రమాద సదుపాయం కలిగించేందుకు చర్యలు చేపట్టింది,ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి జులై నెల వరకు కొనసాగుతుంది.బ్యాంక్ ఖాతా ఉన్న వారు ఏడాదికి 436 చెల్లిస్తే ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి కింద రెండు లక్షల జీవిత భీమా కింద ఏటా కేవలం 20 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తోంది,గ్రామిన ఉపాధి హామి కూలీలు పొదుపు సంఘాల సభ్యులు,పారిశుద్ధ్య కార్మికులు,వీధీ విక్రయ దారులు,అంగనవాడి కార్మికులు అందరిని ఈబీమా పదకాల పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు.సైబర్ మోసాలు,లోన్ యాప్స్,సిబిల్ స్కోర్,బ్యాంక్ రుణాలుపై అవగాహన కల్పించారు.

స్టేషన్ ఎదుట యువజన కాంగ్రెస్ ధర్నా

ధర్నా చేస్తున్న దృశ్యం

హిందూపురం, జూన్ 27 ప్రభాతవార్త : స్థానిక ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్ ఎదుట మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. బాధితులకు న్యాయం చేయకుండా పోలీసులు పక్షపాతం చూపుతున్నారని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వంశీకృష్ణ ఆరోపించారు. అంతేకాకుండా బాధితులపైనే పోలీసులు బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ సంపత్, లోకేష్, సాయి, పాల్గొన్నారు.

నవీన్ జన్మదిన వేడుకలు

- కార్మికులకు దుస్తులు పంపిణీ

నవీన్‌నిశ్చల్‌కు పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలుపుతున్న వేణురెడ్డి

కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న నవీన్‌నిశ్చల్

హిందూపురం టౌన్, జూన్ 27 ప్రభాతవార్త : ఏపి ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ నవీన్ నిశ్చల్ జన్మదిన వేడుకలు మంగళవారం హిందూపురంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను నవీన్ కట్ చేశారు. అనంతరం నవీన్‌నిశ్చల్ మాట్లాడుతూ తనపై ఆదరాభిమానులు చూపుతున్న అభిమానులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి మున్సిపల్ మహిళా కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆ పార్టీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, శ్రీరామిరెడ్డి, నరసింహారెడ్డి, కిరణ్‌కుమార్‌గౌడ్, తదితరులు పుష్పగుచ్చాలు అందచేసి నవీన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి నవీన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అసంపూర్తి రోడ్లు, డ్రైన్లతో ప్రజల అవస్తలు

-కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ఆగ్రహం

సమస్యలపై నిలదీస్తున్న విపక్ష నేత రమేష్

హిందూపురం, జూన్ 27 ప్రభాతవార్త : పట్టణంలో అనేక చోట్ల రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం, వైసిపి కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన జరిగింది. రైల్వేరోడ్డు, ధనలక్ష్మిరోడ్డు, గురునాథ్ థియేటర్ సర్కిల్, తదితర చోట్ల రోడ్లు తవ్వి పనులు వదిలేశారని టిడిపి విపక్షనేత రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 7వవార్డు కౌన్సిలర్ తన వార్డులో సమస్యలపై పరిష్కారం కోరుతూ చైర్‌పర్సన్ ఎదుట కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. పలు వార్డుల్లో అత్యధికంగా పనులు చేయడం మరికొన్ని వార్డుల్లో అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం జరుగుతోందని మరికొందరు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి, కౌన్సిలర్ మద్దన జయప్ప, కమీషనర్ ప్రమోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం


ఇంటింటికీ వెళ్లి సమస్యలను పరిష్కరిస్తున్న అధికారులు

బెలుగుప్ప, జూన్ 27 ప్రభాతవార్త : మండల పరిధిలోని బూదిగుమ్మ రామసగ్రంలో సర్పంచు రామకృష్ణమ్మ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకం మంగళవారం ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిథిగా జడ్పి సిఈఓ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ శంకరయ్యల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించాలని వాలెంటీర్లకు, గ్రామ సచివాలయ అధికారులకు తెలియజేశారు. అందులోభాగంగా మనముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకానికి నెలరోజుల్లో ఈసమస్యలను పరిష్కరించాలని వారికి తెలియజేశారు. ఈకార్యక్రమంలో 11సేవలను ఉచితంగాఅందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలు జగనన్న, మరణ, కులము, ఆదాయము, వివాహ సర్టిఫికెట్లను మొదలగు సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తామని తెలిపారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ లబ్ది పొందుతున్నారని వారికి తెలియజేశ్శారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఓబులేసు, మండల అభివృద్ధి అధికారి రామచంద్ర, మండల విద్యాధికారి మల్లారెడ్డి, ఎంపిటిసి వీరబొమ్మన్న, కేశవరెడ్డి, వాలెంటీర్లు, సచివాలయ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేలో పురోగతి సాధించాలి

- భూ పంపిణీకి ల్యాండ్‌అసైన్‌మెంట్ కమిటీఅనుమతితప్పనిసరి

- సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తిరూరల్, జూన్ 27, ప్రభాతవార్త : రీ సర్వే ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేలా అధికారులు బాధ్యతగా పని చేయాలని, మండలాల్లో పనులు మందకోడిగా జరుగుతున్నందున వెంటనే పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టిఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రీ సర్వే ప్రక్రియ, ఎఫ్‌పిఓఎల్ఆర్, మ్యూటేషన్, వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, తదితర అంశాలపై ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, డిఐఓలు, రీ సర్వే డిటిలు, మండల సర్వేయర్లతో సంయుక్త కలెక్టర్ వీడియో క్నారెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్క తహశీల్దార్, విలేజ్ సర్వేయర్, రీసర్వే డిప్యూటీతహశీల్దార్లు తప్పులులేకుండా సర్వే విజయవంతం చేయాలన్నారు. గ్రామంలో భూమి లేని నిరుపేదలను గుర్తించి వారికి ల్యాండ్ అక్రిజేషన్ కమిటీ అనుమతి తీసుకోవడానికి కార్యాలచరణ ప్రణాళికలు వేగవంతం చేయాలని అధికారులను హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు తిరగాలన్నారు. జిల్లాలో రీ సర్వేలో భాగంగా రెండవ విడతలో ఎంపికచేసిన 180గ్రామాల్లో చేపట్టిన రీసర్వే ప్రక్రియ జరుగుతోం దని సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా డిఎల్ఆర్ఓ ఎంట్రీలు ఎలా చేయాలనే విషయమై శిక్షణ ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు డిఆర్ఓ కొండయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్‌క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

సంగీత కళాశాల భవనానికి భూమిపూజ

సంగీత కళాశాల భవన శంకుస్థాపన దృశ్యం

గడపగడపలో పాల్గొన్న ఎంఎల్‌సి, తదితరులు

హిందూపురం, జూన్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని త్యాగరాజనగర్‌లో నాయిబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న సంగీత కళాశాల నూతన భవన నిర్మాణానికి ఎంఎల్‌సి ఇక్బాల్, ఎంపి గోరంట్ల మాధవ్ భూమిపూజ చేశారు. మంగళవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ త్యాగరాజ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసిపి నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, గని, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు, నాయిబ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా 18వవార్డులో రెండవ రోజు గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు.

సమ్వయంతో భద్రతా ప్రమాణాలు పెంచుదాం

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీసత్యసాయి విమానాశ్రయంలో సంబంధిత శాఖల సమన్వయంతో భద్రతా ప్రమాణాలను పెంచుదామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయం నందు ఏయిర్‌పోర్టు భద్రతా కమిటీ ఛైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డి, ఏయిర్‌పోర్టు అడ్మిన్ లక్ష్మినారాయణ, ఏయిర్‌పోర్టు డైరెక్టర్ సాయినాథ్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సత్యసాయి విమానాశ్రయం నందు భద్రతా పరమైన సమస్యలు తలెత్తినప్పుడు ఏయే శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే విషయంపై అవగాహన కలిగిఉండాలన్నారు. అది కేవలం ప్రభుత్వ శాఖలు, విన్రాశయ నిర్వహకుల సమాచార బదిలీ ద్వారానే సాధ్యమౌతుందన్నారు. తొందరోల్లనే ఈ విమానాశ్రయాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా కమర్షియల్‌గా ఏర్పాటుకు తీర్చిదిద్దడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని, దీని ద్వారా ఈ చుట్టు ప్రక్కల ప్రాంతం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఏయిర్‌పోర్టు అధికారులు పుట్టపర్తి విమానశ్రయంపై ప్రదర్శించిన పవర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి ఎస్‌డిపిఓ వాసుదేవ, డిఎస్‌పి విజయ్‌కుమార్, శంకర్ ప్రసాద్, ఏయిర్‌పోర్టు ఎస్ఐ సుబ్బారావు, రవీంద్రనాథ్ రెడ్డి, తహశీల్దార్ నవీన్‌కుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ విమానాశ్రయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు తదిరతులు పాల్గొన్నారు.

యువతలోని ప్రతిభను వెలికితీసే యువజనోత్సవాల నిర్వహణ అభినందనీయం

- జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, జూన్ 28, ప్రభాతవార్త : యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు యువజోత్సవం-2023 లాంటి కార్యక్రమాలను నెహ్రూ యువకేంద్రం, జాతీయ యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ, ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించేంత వరకు పోరాటం

- 30న విద్యుత్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

అనంతపురం అర్బన్, జూన్ 27 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎడాపెడా విద్యుత్ చార్జీలను పెంచుతోంది. అన్ని వర్గాల ప్రజలపై ఈ భారాలు పడుతున్నాయి. వివిధ రూపాల్లో ప్రభుత్వాలు జనంపై బాదుడు భారాన్ని మోపుతున్నారు. ఈ చర్యలను ప్రజలందరూ ప్రతిఘటించాలి. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించేంత వరకు పోరాటం సాగించాలి. లేకుంటే వచ్చే పదేళ్లపాటు జనంపై విద్యుత్ భారాలు తప్పవు అని వామపక్ష పార్టీల నేతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురం ఏపి ఎన్జీఓ హోం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శిలు వి.రామిరెడ్డి, ఎన్.శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి సి.పెద్దన్న, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌యుసిఐ నాయకులు తబ్రేజ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షపాతి ప్రభుత్వ మంటూనే మెత్తగా భారాలు మోపుతోందన్నారు. ఎప్పుడో 20పైసలు, 30 పైసలు చెల్లించలేదనే సాకులు చెబుతూ ఇప్పుడు మొత్తం కలిపి జనం నుంచి వసూలు చేసేలా విద్యుత్ చార్జీలు అమాంతం పెంచారన్నారు. 2013లో వినియోగించిన విద్యుత్‌కు ఇప్పుడు చార్జీలు చెల్లించాలనడం దుర్మార్గం ఉందన్నారు. వంద రూపాయలు బిల్లు వచ్చే సగటు వినియోగదారులకు ఈ నెల రూ.300కు పెంచి వసూలు చేశారన్నారు. సమావేశం అనంతరం ఈ నెల 30న జిల్లా నియోజకవర్గం, మండల కేంద్రాల్లోని విద్యుత్ కార్యాలయాల వద్ద చేపట్టే నిరసనల్లో ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన్నీల సర్పంచి త్రిలోక్‌నాథ్, సీపీఎం నాయకులు ముస్కిన్, ప్రకాష్, ఇర్ఫాన్, మసూద్, సిటిజన్ ఫోరం నాయకులు ఎజి.రాజమోహన్, సిపిఐ జిల్లా నాయకులు అల్లీపీరా, బంగారు బాషా, రమణయ్య పాల్గొన్నారు.

పోస్టుల భర్తీలో అవకతవకలపై విచారణ చేపట్టాలి

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో రాణినాయక్ భవనంలో ఎస్ఎఫ్ఐ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశం సందర్భంగాఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీలో తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు భర్తీ చేయడంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిద్దార్థ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విజయ్, రాజేష్, శివ, అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ, సీఎం జగన్‌లను గద్దె దింపాలి

- ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

కదిరి, జూన్ 27 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలను అధికారం నుంచి గద్దె దింపకపోతే దేశానికి గడ్డుకాలం వచ్చే అవకాశం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎన్జీఓ హోంలో పట్టణ సమితి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తోందని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే వారిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. డా.బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి సీఎం జగన్ తూట్లు పొడుస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో విస్మరించారని విమర్శించారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగిస్తున్నారని, ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేంద్ర, మధునాయక్, మధు పాల్గొన్నారు.

ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ప్రిన్సిపాల్స్‌కు వార్డెన్ల బాధ్యతలు...!

మొదటిపేజీ తరువాయి...



వార్డెన్లు అందరూ ప్రిన్సిపాల్స్‌కు బాధ్యతలు అప్పగించాలని ఏటిడబ్ల్యూవో వారి అధికారిక గ్రూప్‌లో పెట్టిన మిస్సేజ్

ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు ఇటీవల వెబెక్స్‌లో అన్ని జిల్లాల అధికారులకు మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు వార్డెన్ల బాధ్యతలు బలవంతంగా ప్రిన్సిపాల్స్‌కు బాధ్యతలు అప్పగించారు. ఉదయం, సాయంత్రం రెసిడెన్సియల్ స్కూల్లోనే ఫెషియల్ యాప్ వేయాలని చెప్పడంతో వార్డెన్లు ఆయా స్కూల్స్‌కు వెళ్ళి ఫెషియల్ యాప్ వేస్తున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి పోస్టింగ్‌లు ఇవ్వలేదు. దీంతో వార్డెన్లు గత కొన్ని రోజులుగా గాల్లోనే ఉన్నారు. కానీ కేవలం దీనిని పలువురు వార్డెన్లు వ్యతిరేకించినప్పటికీ, తమకు బాధ్యతలు అప్పగించాలని ఒక ఉత్తర్వులు ఇస్తే తాము అప్పగిస్తామని చెప్పినట్లు తెలిసింది. కానీ డిటిడబ్ల్యూవో అనంతపురం జిల్లాలో ఓ ప్రిన్సిపాల్ ఒత్తిడితో వార్డెన్ల నుంచి క్లిజింగ్ బ్యాలెన్స్, ఇతర బాధ్యతలు అప్పగించేలా తమపై ఒత్తిడి చేశారని పలువురు వార్డెన్లు ఆరోపిస్తున్నారు. అందులో భాగంగానే మే 1 నుంచి వార్డెన్ల లాగిన్లు అన్ని ప్రిన్సిపాల్స్ లాగిన్లకు వెళ్ళాయి. వీరి లాగిన్లలోనే ప్రస్తుతం డైట్ బిల్లులు, అటెండెన్స్ అప్‌లోడ్ చేస్తున్నారు. ప్రిన్సిపాల్స్‌కు వార్డెన్ల బాధ్యతలు అప్పగించడానికి ఎలాంటి ఉత్తర్వులు లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 81 మంది రెసిడెన్సియల్ స్కూల్స్ వార్డెన్లు కలిసి కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. అయితే దీనిపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.

ఎలాంటి ఉత్తర్వులు రాలేదు : డిటిడబ్ల్యూవో, ఏటిడబ్ల్యూవో అన్నాదొరై, మోహన్‌రావు

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గిరిజన రెసిడెన్సియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్‌కు వార్డెన్లు తమ బాధ్యతలు అప్పగించాలని ఉన్నతాధికారులు వెబెక్స్‌లో మౌఖికంగా తమకు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అధికారిక ఉత్తర్వులు రాలేదు. తాము ఉన్నతాధికారుల ఆదేశాలు ఖచ్చితంగా పాటించాలి కాబట్టి వార్డెన్లు తమ బాధ్యతలను ప్రిన్సిపాల్స్‌కు అప్పగించాలని చెప్పడం జరిగింది. స్పష్టమైన ఆదేశాలు వచ్చేంత వరకు ప్రిన్సిపాల్స్, వార్డెన్లు సమన్వయంతో కలిసి కట్టుగా పని చేసుకోవాలని చెప్పడం జరిగింది.

టిడిపి, వైసిపి వర్గీయుల మధ్య ఘర్షణ

దాడిలో గాయపడిన వారిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిరూరల్, జూన్ 27 ప్రభాతవార్త

మండలంలోని గంగాదేవిపల్లి గ్రామంలో పేద ప్రజలు ఇళ్లు నిర్మించుకునేందుకు గతంలో ఇచ్చిన జగనన్న లేఅవుట్‌లో కంపచెట్ల తొలగించే విషయమై టిడిపి, వైసిపి వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ దాడిలో గంగాదేవిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వైసిపి నాయకులతో పాటు ఇద్దరు లబ్దిదారులు గాయపడ్డారు. దీంతో వారిని చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆసుపత్రికి చేరుకుని గాయపడిన వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఎమ్మెల్యే ఆదేశించారు.

అప్పుల పేరుతో రూ 15 లక్షలు టోపీ

బాధితులతో మాట్లాడుతున్న ఎస్సై గోపి

ఓబుళదేవరచెరువు, జూన్ 27, ప్రభాతవార్త

చిరు వ్యాపారులు, మహిళలు వద్ద అప్పు తీసుకుని నెల నెలా వడ్డీ ఇస్తాను అని నమ్మపలికి చివరకు రూ 15 లక్షలు కుచ్చుటోపి పెట్టాడు. ఇందుకు సంబంధించి బాధిత మహిళలు, అప్పు ఇచ్చిన వారు మంగళవారం ఓడీచెరువు పోలీస్టేషన్‌లో ఎస్సై గోపికి ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కొండకమర్లకు చెందిన గండికోట చంద్రశేఖర్ అనే ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గ్రామంలో పూల వ్యాపారులు, మహిళా సంఘసభ్యులు, బీడీ కార్మికుల వద్ద, తెలిసిన వారి వద్ద దాదాపు 15 లక్షల మేర అప్పు తీసుకున్నాడన్నారు. ప్రతి నెలా నూటికి రూ 2 కు వడ్డీ ఇస్తానని కొన్ని నెలలు ఇచ్చాడన్నారు. క్రమేనా వడ్డీ ఇవ్వటంలో ఆలస్యం చేస్తుడడంతో మా డబ్బులు మాకు ఇవ్వాలని అడిగామన్నారు. అదిగో ఇదిగో అంటూ కాలం గడపుతూ వస్తున్నాడన్నారు. మాకు వడ్డీ ఇవ్వద్దు అసలు ఇవ్వమని ప్రాదేయపడ్డామన్నారు. అయితే అతను మా దగ్గర డబ్బులు లేవు ఇచ్చేది లేదు ఏమి చేసుకుంటారో చేసుకోండి అంటూ మాపై గొడవకు వస్తున్నాడన్నారు. తమకు న్యాయం చేయాలి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు నిర్వహిస్తాం

- టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు

అనంతపురం రూరల్,జూన్27ప్రభాతవార్త:

మహారాజ్ ఏకలవ్యుని జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరి లో జూన్ 29వ తేది గురువారం ఏకాదశి రోజున ఘనంగా నిర్వహించడం జరుగుతుందని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు తెలిపారు. మంగళవారం అనంత రూరల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరుకుల జాతి ఆణీముత్యం,ఆదిమూలపురుషుడు మహారాజ్ ఏకలవ్యుని జయంతి వేడుకలను ఎరుకుల కులస్థులందరు కలసి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో జూన్ 29వ తేది గురువారం ఏకాదశి రోజున ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎరుకుల జాతి ముద్దు బిడ్డలందరూ తరలివచ్చి ఈ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అదే విధంగా 29న ఎరుకుల కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని,ఎస్టీలకు రావాల్సిన పథకాలపైన, ఎస్టీ హక్కులపైన, వైకాపా ప్రభుత్వంలో ఎరుకుల సులస్తులు ఎదుర్కోంటున్న సమస్యలపైన, భవిష్యత్తులో ఎస్టీల స్థితిగతులపైన చర్చించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమానికి ఎరుకుల కులస్తులందరూ తరలిరావా లన్నారు. ఈ కార్యక్రమంలో గుజ్జల నారాయణస్వామి, సాకే పెద్దన్న, మారుతిప్రకాష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

అనంతపురం రూరల్, జూన్27ప్రభాతవార్త:

రైతులకు వేరుశెనగ విత్తన కాయాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఏడిఏ రవికుమార్,అనంత రూరల్ మండల వ్యవసాయశాఖ అధికారిని శశికళ అనంత రూరల్ మండలంలోని భవాని ఏజెన్స్ పురుగుల మందుల దుకాణాలను ఆకస్మాత్‌గా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత రూరల్ మండంలోని భవాని ఏజెన్స్ దుకాణంను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు.ఎరువు దుకాణాదారులకు తెలియజేయడం ఏమనగా అధిక ధరలకు ఎరువులను అమ్మరాదని అదే విధంగా అనుమతిలేని ఎరువులు, పురుగుల మందులు,విత్తనాలు అమ్మితే అటువంటీ దుకాణాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతో పాటు వాటీ లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుం దన్నారు. అనంతరం ఎ.నారాయణపురంలోని రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ గల రికార్డులను పరిశీలించి రైతులకు వేరుశెనగ విత్తనా కాయాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రసాద్, రైతు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మెలకువలను పాటించాలి

- రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మల్లేశ్వరీ

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పామిడి, జూన్ 27 ప్రభాతవార్త

పత్తి పంట సాగు, అధిక దిగుబడులను సాదించే క్రమంలో రైతులు వ్యవసాయ మెలుకువలను పాటించాల్సిన అవసరం ఎంతైనావుందని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మల్లేశ్వరీ పేర్కొన్నారు. మండల పరిదిలోని నీలూరులో మంగళవారం రిలయన్స్ ఫౌండేషన్, రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆద్వర్యంలో రైతులకు పత్తి పంటలో అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహణ కల్పించారు. ఈసందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త మల్లేశ్వరీ మాట్లాడుతూ వేసవిలో సాగు చేసిన పత్తి పంటకు గులాభిరంగు పురుగు నివారణకు 45 రోజుల దశలో లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకుని అధిక నష్టపరిమితి స్థాయిని గుర్తించి 70-75 రోజుల నుండి 5 శాతం వేపగింజల కాషాయంతో మొదలు పెట్టి 2 మిల్లీలీటర్ల ప్రోఫినోపాస్ లేదా 1.5 గ్రాముల ధయోడికార్బ్ లేదా 2 మిల్లీలీటర్ల క్లోరిపైరిఫాస్ 1 లీటరు నీటిలో కలిపి 10-15 రోజుల వ్యవదిలో పిచికారి చేయాలని సూచించారు. ఎకరాకు 48 నుండి 60 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 24 కిలోల పోటాష్ పోషకాలను అందించాలని, పత్తి విత్తిన 20 నుండి 30 రోజులకు మొదటి దఫాగా 50 కిలోల యూరియా, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్‌ను నేలలో సరిపడినంత తేమ ఉన్నప్పుడు పైపాటుగా వేసుకోవాలని కోరారు. రసం పీల్చే పురుగులు నివారణ, యాజమాన్యం, గులాభిరంగు పురుగు యాజమాన్యం, నీటి యాజమాన్యంపై అవగాహణ కల్పించారు. పత్తిపంట సాగు, అధిక దిగుబడులను సాధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మరింత సమాచారం కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 18004198800ను సంప్రదించాలని రిలయన్స్ ఫౌండేషన్ మేనేజర్ ప్రకాష్ రైతులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రైతులు హరినాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, కేశవరెడ్డి, ధరే ంద్రరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సిద్దయ్య పాల్గొన్నారు.

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగం నందు అంతర్జాతీయ సదస్సు

ఎస్కేయూ,జూన్ 27,ప్రభాతవార్త

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నందు గణితశాస్త్ర విభాగంలో మూడు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సును "ఇన్నోవేషన్స్ అండ్ డెవలప్మెంట్స్ ఇన్ మ్యాథమెటికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ" అనే అంశంపైన 28వ తేది నుండి 30వ తేది వరకు నిర్వహించనున్నారు.ఈ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్య అతిధిగా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎం.రామకృష్ణారెడ్డి వ్యవహరించనున్నారు.ఏపిఎస్‌సిహెచ్‌ఈ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి మరియు యుపిఎస్‌సి మాజీ సభ్యులు ఆచార్య వై.వెంకట్‌రామి రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొననున్నారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ తిరుపతికి చెందిన ఆచార్య డి.ఎస్.నాగరాజు ముఖ్య ఉపన్యాసకులుగా వ్యవహరించనున్నారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా రెక్టార్ ఆచార్య ఏ.మల్లికార్జునరెడ్డి,రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వి.లక్ష్మయ్య మరియు ప్రిన్సిపల్ ఎస్కేయూ కాలేజ్ ఆచార్య ఏ.కృష్ణకుమారి పాల్గొననున్నారు.ఈ మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నందు వివిధ దేశాల నుంచి వక్తలు పాల్గొననున్నారు.వీరిలో ముఖ్యంగా జర్మనీ,మలేషియా,ఫిజి,అమెరికా దేశాల నుంచి వర్చువల్ విధానంలో పాల్గొననున్నారు.వీరితో పాటు జాతీయ స్థాయిలో వక్తలు పాల్గొననున్నారు.

అర్హుల తలుపు తట్టేందుకే జగనన్న సురక్ష

- రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపిపి

రాప్తాడు, జూన్ 27 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఆదేశానుసారం మండలం గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రాప్తాడు ఎం పిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి తయారు మాట్లాడుతూ.. నోరు తెరిచి అడగలేని, అర్హత ఉండి పొర పాటున ఎక్కడైనా మిగిలిపోయిన అర్హులను కూడా తలుపు తట్టి మరీ మంచి చేసే కార్యక్రమమే జగనన్న సురక్ష అని తెలిపారు. జగనన్న సురక్ష ప్రోగ్రాం ద్వారా ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండానే 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వందకు వంద శాతం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సల్మాన్ రాజ్, మండల స్పెషల్ ఆఫీసర్ ఉమామహేశ్వరమ్మ, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర ప్రసాద్, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలెంటీర్లు, తదితర మండల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలందరికీ రక్ష

- సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

జగనన్న సురక్షపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శింగనమల, జూన్ 27 ప్రభాతవార్త

జగన్న సురక్ష ప్రజలందరికీ రక్ష అని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆకులేడు, పెరవలి గ్రామాల్లో జగనన్న సురక్ష పథకంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మ ఉఖ్య అతిథిగా సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలందరికీ రక్ష అని ఇప్పటికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యకు పరిష్కారం చూపామని, ఇంకా ఎక్కడైనా సమస్య ఉంటే వాటి పరిస్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం చేపడుతున్నామన్నారు. అర్హులైనప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అందివ్వడమే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. నెల రోజులపాటు చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఈఓఆర్డి మురళీ కృష్ణ, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, జెపిసి కన్వీనర్ రమణ, సచివాలయ కన్వీనర్లు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొమ్మనశ్రీరామిరెడ్డి జన్మదిన వేడుకలు

బొమ్మనశ్రీరామిరెడ్డికి కేక్ తినిపిస్తున్న వైసీపీ నేతలు

శింగనమల, జూన్ 27 ప్రభాతవార్త

సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి 58వ జన్మదిన వేడుకలు ఆ పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు ఆకులేడు రామాంజినేయులు, మాజీ మండల కన్వీనర్ చెన్నకేశవులు, నాయినవారిపల్లి రంగస్వామి, నారాయణస్వామి, అలంకార పేట నాగేంద్ర, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వెంకటరమణ, భాస్కర్, ఎల్ నాగరాజు, ఆదెప్ప, రంగారెడ్డి, రవినాయక్, గురుగుంట్ల జగన్, డీలర్ మల్లికార్జునరెడ్డి,రఫి, సోదనపల్లి సురేష్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా M.SHRISHA, S/o PRAVEEN KUMAR, H.No.1-51, ITIKAYLA, KOLIMIKUNGLA, KURNOOL నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లెమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.
SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : M.MARATHAMMA
SY NO: 171 Total: 66.66 SFETS
The property is situates in R LINGAMDINNE with the following particulars.
DOC NO: 1523/2023
East: M.Yesu Rathanam House, South: CC Road, West : M.Yesayya House, North: M.Yesepu Open Site
C.RAMESHNATHA REDDY (Advocate), TADIPATRI

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా T.SIDDARTHA, S/o T.SRINIVASULU, H.No.7/130, YADIKI MANDAL, ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లెమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.
SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : T.SIDDARTHA
SY NO: 1609-A, Total: 1.90 Cents
The property is situates in YADIKI with the following particulars.
DOC NO: 1582/2019, 1583/2019
ITEM 1: East: Road, South: House of Shakun bee, West : House of Shaiksha vali, North: House of Houspeera
ITEM 2: East: Rasta and Shakunbee house, South: House of C.Hajipeera, West : Site of C.Hajihusen, North: applicant first item
C.RAMESHNATHA REDDY (Advocate), TADIPATRI

చెరువు చెదురుతోంది....ఊరు బెదురుతోంది..!

క్రిష్టిపాడు వైపు నుంచి చెరువులోకి చొచ్చుకొస్తున్న ఆక్రమణల సాగు

మొదటిపేజీ తరువాయి...

సాగుతున్న గనుల తవ్వకాలు, మట్టితవ్వకాలు చెరువు ఉనికినే ప్రశ్న

04ATP13_04ATP13.qxd 27-06-2023 PM 10:47 Page 1

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే వైవిఆర్, జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మ



ప్రజలతో ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జూన్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మలు పేర్కొన్నారు. మండలంలోని కొత్తపేట పంచాయతీలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు ఏవైనా వుంటే వాలంటీర్ల ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో నమోదు చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 98 శాతం పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. మరోదఫా జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, మార్కెట్‌యార్డుచైర్మన్ సునీలయాదవ్, సర్పంచు గురుమస్తాన్, ఎంపిపి విశాలాక్షి, జెడ్‌టిపిటిసి రాధికాయాదవ్, తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపిడిఒ శ్రీనివాసులు, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, సంబంధిత అధికారులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలంతోనే జగనన్న సంక్షేమ పాలన సాగుతోంది

గడప, గడపలో ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

గ్రామంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, జూన్ 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఎన్ని అవరోదాలు సృష్టించినా, ప్రజాబలంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన కొనసాగిస్తున్నారని ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామంలో సర్పంచు గుజ్జల రమాదేవి అధ్యక్షతన గడప, గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమ పానలపై ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనుదిరగకుండా ప్రజా క్షేమమే తన క్షేమమని పాలన కొనసాగిస్తున్న ఘణత మన ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. పంచాయితీలలో ఏర్పాటు చేసిన సచివాలయాలలో పనిచేసే ఉద్యోగులు, వాలంటీర్లు బాధ్యతగా పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం అందించాలన్నారు. ఎక్కడా పథకాలు అందలేదనే ప్రశ్న తలెత్తకూడదన్నారు. ఇల్లు కావాలని అడిగిన ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేయించాలన్నారు. సమయ పాలన పాటించి, కార్యాలయానికి వచ్చిన వారిని మర్యాదగా మాట్లాడించి, వారి సమస్యను అడిగి తెలుసుకుని పరిష్కరించాలన్నారు. బాధ్యతగా పనిచేయని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందరిని ఆప్యాయతగా పలకరించి, ప్రభుత్వ పథకాలు అందు తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పర్యటిస్తున్న ఎంఎల్‌ఏ దృష్టికి పలువురు గ్రామస్థులు సమస్యలు తీసుకువచ్చారు. వితంతు, మత్స్య కార, డప్పుకళా కారుల ఫించను రాలేదంటూ ప్రజలు ఎంఎల్‌ఏను అడిగారు. సచివాలయ ఉద్యోగులతో వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశమైన ఆయన గ్రామంలో ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. జేజేవై పథకం కింద రూ. 2లక్షలు మంజూరు కాగా ఎందుకు పనులు చేయలేదన్నారు. గ్రామంలో ఇంకా 31మంకి ఫించన్ల మంజూరుకు అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపిపి బగ్గిరి త్రివేణి, పంచాయితీరాజ్ డిఈ లోకన్న, తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఒ సౌజన్యకుమారి, ఎస్‌ఐ శ్రీహర్ష, మండల అధికారులు, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీరాములు, సర్పంచు గుజ్జల రమాదేవి, ఎంపిటిసి సుజాత, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల కన్వీనర్ జయరామిరెడ్డి, చల్లా క్రిష్ణ, ముసలయ్య, వెంగళ్‌రెడ్డి, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులతో ఆరాతీస్తున్న ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

సిఎస్ఆర్ యాక్టివిటీలు నిరంతర ప్రక్రియ

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 27 ప్రభాతవార్త

ప్రజలకు ఉపయోగపడే విధంగా నిరంతర ప్రక్రియగా జిల్లా వ్యాప్తంగా సిఎస్ఆర్ యాక్టివిటీ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కార్పోరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ విధానం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం గుర్తించిన ఆయా పరిశ్రమలు, కంపెనీల సిఎస్ఆర్ యాక్టివిటీ పనులపై ప్రాజెక్ట్ ప్రజంటేషన్ ద్వారా ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాల వివరాలు అలాగే 2023-24 సంవత్సరం వరకు చేపట్టే ముందస్తు ప్రణాళిక పనులపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అలాగే ఇప్పటి వరకు ఎన్ని నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టారు, ఇంకా ఎన్ని నిధులు కేటాయించి ఖర్చు చేయాల్సి వుంది ఏఏ రకాల అభివృద్ధి పనులపై 2023-24 సంవత్సరానికి సంబంధించి సిఎస్ఆర్ యాక్టివిటీల కింద ఆయా పరిశ్రమలు ఏ రకంగా నిధులు ఖర్చు చేయనున్నారనే వివరాలను సంబంధిత ప్రతినిధులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్న పరిశ్రమలు ఇతర ప్రాంతాలకు కాకుండా ఖచ్చితంగా మన జిల్లాకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి సిఎస్ఆర్ ఖర్చులతో పనులు చేపట్టాలన్నారు. పరిశ్రమలు స్థాపించిన ఆయా చుట్టుపక్కల వున్న ప్రాంతాలకే కాకుండా జిల్లాలోని ఇతర వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి సిఎస్ఆర్ ప్రభుత్వ నియమ నిబంధన మేరకు గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో నికర లాభం మొత్తంలో 2 శాతం సిఎస్ఆర్ యాక్టివిటీలను చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా సంక్షేమ, అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా ప్రాంతాల్లోని ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరినప్పుడు సిఎస్ఆర్ యాక్టివిటీ కింద ఎలాంటి పనులు చేపట్టాలన్న తన ఆమోదం అనుమతి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఒ అశోక్‌కుమార్‌రెడ్డిని ఆదేశించారు. సిఎస్ఆర్ పనులను తెలుసుకునేందుకు ఆయా పరిశ్రమలను సందర్శించడం కోసం షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ నాగరాజురావును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఏడాదికి కనీసం మూడు మార్లు జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సిఎస్ఆర్ పరిశ్రమల అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం వుంటుందని అలాగే కొత్తగా ఏర్పాటు చేసే పరిశ్రమలకు జిల్లా యంత్రాంగం ద్వారా అన్ని విధాల ప్రోత్సహిస్తామని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి సంబంధించి ఏమైనా సమస్యలు వున్న యెడల వాటిని తన దృష్టికి తెలిపినటు ్ల అయితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యం , నాడు - నేడు పనులు, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు, ఉపాధి హామి పనులు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు, సచివాలయ వ్యవస్థ స్థాపన తదితర అంశాలకు పెద్దపీట వేస్తున్నందున దానికి అనుగుణంగా కార్పోరేట్ చేయూతతో పాటు ఆయా పరిశ్రమల యాజమాన్యం పలు ప్రభుత్వ శాఖాధికారుల సమన్వయంతో సామాజిక పర్యావరణ మార్పులకు ఉపయోగపడే విధంగా వినూత్న ఆలోచనలతో ఇతర అంశాలపై దృష్టిని సారించి ప్రణాళిక బద్దంగా సిఎస్ఆర్ ద్వారా పనులు చేపట్టాలని సూచించారు. జిల్లాలో వున్న అన్ని బ్యాంకులు రినేబుల్, కంపెనీలు, మైన్స్ పరిశ్రమలు కూడా సిఎస్ఆర్ పనులకు తోడ్పాటు అందించాలని కోరారు. కూడేరు, గుత్తి ప్రాంతాల్లో జరుగుతున్న ప్రభుత్వ పనులకు సంబంధించి పెన్నా సిమెంట్ ద్వారా పెండింగ్‌లో వున్న సిమెంట్‌ను సత్వరమే సరఫరా చేయాలని ఆ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఒ అశోక్‌కుమార్‌రెడ్డి, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, జెడ్‌పిసిఇఒ భాస్కర్‌రెడ్డి, ఎస్ఇ పంచాయతీరాజ్ భాగ్యరాజ్, డిఎంహెచ్‌ఒ డాక్టర్ వీరబ్బాయి, పొల్యూషన్ కంట్రోల్ ఇఇ కిషోర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కేశవులు, ఆర్జా స్టీల్స్ ఎండి శ్రీధర్‌కృష్ణమూర్తి, పెన్నా, సాగర్ సిమెంట్స్ ప్రతినిధులు, సప్తగిరి క్యాంపర్ సిప్లాన్ డ్రగ్స్, అల్ట్రాటెక్ సిమెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ తలపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ.. భరోసా యాత్ర

సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల సునీత

శెట్టూరు, జూన్ 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ తలపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ భరోసా యాత్ర మంగళవారం శెట్టూరు మండలంలోని, కంబాలపల్లి లక్ష్మణ్‌పల్లి చెర్లోపల్లి గ్రామాల మీదుగా యాత్ర కొనసాగింది. ఈ యాత్రకు ఉమ్మడి జిల్లాల నాయకులు, స్థానిక నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని యాత్రని విజయవంతంగా పూర్తి చేశారు. యాత్ర గురించి నాయకులు మాట్లాడుతూ.. భవిష్యత్తు తరానికి తెలుగుదేశం పార్టీ ఐదు హామీలు ప్రకటించడం జరిగిందని, వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కార్యకర్తలను వేదింపులకు గురిచేస్తున్నటు వంటి ఈ ప్రభుత్వాన్ని ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును సైకిల్ గుర్తుకు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించి వైఎస్ఆర్‌సిపిని సాగనంపాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి నుంచి భారీ ఎత్తున ప్రజలు నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి మండలంలోని కాలువ పనులు ఆగిపోయిన ప్రదేశాన్ని సందర్శించి సెల్ఫీ ఛాలెంజ్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నట్లైయితే ఈపాటికి అసెంబ్లీ నియోజకవర్గంలో 114 చెరువులకు నీళ్లు అందించే వారని, నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ, ఎమ్మెల్సీ బిటి నాయుడు, బికె.పార్థసారధి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని మండల కన్వినర్లు, మాజీ ఎంపిపిలు, సర్పంచులు ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆగిపోయిన బిడిపి కాల్వ పనులను సెల్ఫీ చాలెంజ్ ద్వారా ఆగిపోయిన కాలువ పనులను చూపిస్తున్న నాయకులు

ప్రతి ఒక్కరూ బాధ్యతతో వర్షపునీటిని ఒడిసిపట్టాలి

- జల్‌శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీర్ రాజేంద్రకుమార్ నేగి

సమావేశంలో మాట్లాడుతున్న సెంట్రల్ నోడల్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ నేగి

శ్రీసత్యసాయిజిల్లా, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:

భావి తరాలకు నీటి సంరక్షణ తెలియజేసి ప్రతి ఒక్కరూ బాధ్యతతో వర్షపునీటిని ఒడిసి పట్టాలని, నీటి సంరక్షణ గురించి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జల్‌శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ నేగి పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జల్‌శక్తి అభియాన్‌పై జరిగిన సమావేశంలో రాజేంద్రకుమార్‌నేగితో పాటు శాస్త్రవేత్త రాఖీ, జాతీయ ఉపాధి హామీ పథకం జాయింట్ కమీషనర్ శివప్రసాద్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత మూడు రోజుల పర్యటనలో జిల్లాలో జరిగిన జల్‌శక్తి అభియాన్ పనులను పరిశీలించడం జరిగిందని, పనులు జరిగిన తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ ఉపాధి హామీ క్రింద ఫారం పాండ్లు, ఇంకుడు గుంతలు, చెరువులు, పలు నీటి సంరక్షణ పనులను పరిశీలించడం జరిగిందని, ఉపాధి హామీ క్రింద ఉద్యానశాఖ పరిధిలో వివిధ రకాల పండ్లతోటలసాగుపై రైతులు, లబ్ధిరులతో ముచ్చటించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి ఒక ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని, వర్షపునీరు ఎక్కడికక్కడ, అప్పటికప్పుడు భూమిలోకి ఇంకిపజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ, ఋతుపవనాల వర్షపునీటిని వడిసి పట్టి సంరక్షిస్తామన్నారు. వారు ఇచ్చిన సలహాలు సూచనలు పాటిస్తూ పనులు చేపడతామని తెలియజేశారు. పిఆర్, ఆర్‌డి సంయుక్త కమీషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ, ఎంఎన్ఆర్ఇజిఎస్‌లో చేపట్టిన నీటి సంరక్షణ పనులను ఇప్పటివరకు చేసినవి, చేపట్టబోయే పనులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రామాంజినేయులు, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి రాజశేఖర్ రెడ్డి, పట్టు పరిశ్రమశాఖ జెడి పద్మమ్మ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా హర్టికల్చర్ అధికారి చంద్రశేఖర్, వాటర్ రీసోర్స్ శాఖ డిఇఇ గంగాద్రి, ఆర్‌డబ్ల్యూఎస్ ఆర్ఇఒ రషీద్ ఖాన్, డిఎఫ్‌ఒ రవీంద్రనాథ్ రెడ్డి, డిఎల్‌పిఒ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంను తనిఖీ చేసిన ఎమ్మెల్యే,జడ్పి చైర్మన్

గోరంట్ల,జూన్ 27,ప్రభాతవార్త:

మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామ సంచాయతీలో మంగళవాకం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ,జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మలు సచివాలయంలో రిజిస్టర్‌ను తనిఖీ చేసి,అనంతరం ప్రతి సచివాలయ ఉద్యోగి ప్రజా సేవకు అంకితం కావాలని,ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిచాలన్న లక్ష్యంతో జగనన్న ప్రతి ష్టాత్మంగా సచివాలయ.వాలంటరీల వ్యవస్థలను ఏర్పాటు చేశారని,ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే దిశగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల మూర్తి,జడ్పిటిసి పాలె జయరాంనాయక్, సర్పంచ్ మణి శివశంకర్‌రెడ్డి,వీర నారాయణరెడ్డి,ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ రికిర్డులను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే

జగనన్న సురక్ష పేదలందరికి రక్ష....

- గతంలో ఎన్నడూ లేని విధంగా అనంతలో అభివృద్ధి పనులు,
- ప్రధాన రహదారులతో పాటు వీధుల్లోనూ సిసిరోడ్లు,డ్రైనేజీలు నిర్మాణ పనులు,
- తెలుగుదేశం పార్టీకి ఇవే చివరి ఎన్నికలు, - అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి,

అనంతపురం రూరల్,జూన్27ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలందరికి అని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలోని సచివాలయం1లో మంగళవారం సచివాలయ సిబ్బంది,గ్రామ వలంటర్లు,సచివాలయ కన్వీనర్లు, గృహాసారధులు,జేఏసి కన్వీనర్లతో జగనన్న సురక్షపై శిక్షణ కార్యక్రమం సర్పంచ్ సుగాలి పద్మావతి అధ్యక్షతన పంచాయితీ కార్యదర్శి నరసింహరెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఇప్పటికే గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎదురైన సమస్యలకు పరిష్కారం చూపామని ఇంక ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటీ పరిష్కారంకోసం జగనన్నసురక్ష కార్యక్రమం చేపడుతున్నామన్నారు.జూలై 1 నుంచి నెల రోజల పాటు చేపట్టనున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలు ప్రజలకు ఉచితంగా అందివడం జరుగుతుందని కుల,ఆదాయ, జనన,మరణ, వివాహ, కుటుంబ సభ్యుల,ధ్రువీకరణ పత్రాలు,మ్యుటేన్ లావాదేవీలు,ఆధార్‌కు పోన్ నెంబర్ అనుసంధానం, పంట సాగు హక్కు కార్డు,కొత్త రైస్ కార్డు,హౌస్ హోలన్డ మాపింగ్ వంటీ 11 రకాల సేవలు ప్రజలకు ఎటువంటీ రుసుం లేకుండా ఉచితంగా అందివడం జరుగుతుందని వీటీ ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో ఏనాడైనా పేద ప్రజల కోసం ఆలోచించాడా,పేదల కోసం ఏ ఒక్క పథకమైన ప్రవేశపెట్టాడా అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సిపి ప్రభుత్వం ప్రజల చెంతకే పథకాలను ఇస్తుంటే ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారన్న మీరు ఏ మొహం పెట్టుకొని యాత్రలను చేస్తున్నారన్నారు.మినీ మ్యానిఫెస్టో పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని టిడిపి మోసపూరిత హామిలను ప్రజలు ఎవ్వరు నమ్మేపరిస్థితిలో లేరన్నారు.ఇప్పటికే నగరంలోని ప్రధాన రహదారులు నిర్మాణం పనులు పూర్తి అయ్యాయని అంతర్గత వీధులలో బీటి రోడ్లు,సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణంపనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.నగరానికి దీటుగా పంచాయితీలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, ప్రకాష్‌రెడ్డి,వైఎస్ ఎంపిపి బాలాజీ,ఎంపిటీసిలు ఓంప్రకాష్‌రెడ్డి, నారాయణమ్మ, మహబూబ్‌బీ,నగర అధ్యక్షురాలు కృష్ణవేణీ,నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి,నవీన్, సాధిక్,తిరుపతినాయుడు, వెంకటేష్‌నాయక్,నాగరాజు, పురుషోత్తం, విజయ్‌కుమార్, పద్మావతి,రామమూర్తి, రాజునాయక్, ఏఈశ్రీనివాసరెడ్డి, వార్డుసభ్యులు సిరోమణీ,శ్రీలత, ఆవాంతి, పద్మావతి, నాగరాజు, దేరాజ్యోతి, అంజి, సుభ్రమ్మ, సరస్వతి, షాహిన, భాస్కర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది,వలంటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూలై 1 నుండి జగనన్న సురక్ష క్యాంపులు

- తోడేళ్ల బ్యాచ్ జగన్‌ను ఏమి చేయలేవు

మీడియాతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి, చిత్రంలో ఎంపి తదితరులు

హిందూపురం, జూన్ 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్, ఎంపి గోరంట్ల మాధవ్ వెల్లడించారు. స్థానిక ఎంఎల్‌సి కార్యాలయంలో మంళవారం సాయంత్రం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో పథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. అయినప్పటికి ఎక్కడైనా అర్హులకు ఇప్పటికి పథకాలు అందకపోతే వారిని కూడా లబ్దిదారులుగా ఎంపిక చేయాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష పథకం ఏర్పాటు చేసి జూలై 1 నుండి 30 రోజుల పాటు ఆయా సచివాలయాల్లో శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చంద్రబాబు అండ్ కో తోడేళ్ల బ్యాచ్ జగన్‌ను ఏమి చేయలేవని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయభేరి మోగించడం తథ్యమన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ జబీవుల్లా, గని, కౌన్సిలర్లు వెంకటనాగేంద్ర, అయూబ్‌ఖాన్, తదితరులు, నాయకులు పాల్గొన్నారు.

గడప గడప ద్వారా గ్రామాల అభివృద్ధి

- మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

గడప గడపలో పాల్గొన్న ఎమ్మెల్యే దృశ్యం

అమరాపురం,జూన్ 27,ప్రభాతవార్త:

రాష్ట్రంలో గడప గడప కార్యక్రమం ద్వారా అభివృద్ధి జరగుతున్నట్లు మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు.మండల పరిధిలో పేలుబండ గ్రామము నందు మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు జడ్పిటిసి స్వాదక్క నరసింహమూర్తి,ఎంపీపీ ఈరన్న,ఎంపిడిఒ మునిస్వామి,వక్కలిక కార్పోరేషన్ డైరెక్టర్‌రాజేశ్వరి శంకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి,సర్పంచ్ చిత్తప్ప,మాజీ సర్పంచ్ ప్రసాద్,వక్కలిగ కార్పోరేషన్ డైరెక్టర్ గగన అంబరీష్ బాబులు,శివరం మంజు మండల సచివాలయ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వాలంటీర్లు, అధికారులతో కలసి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తు ఆకుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందిన లబ్దికి సంబందించిన కరపత్రాలను ఆయన అందజేశారు. పేలుబండా గ్రామంలోని మారమ్మ దేవి దేవాలయాల అభివృద్ధికి రూ.10 లక్షల రూపాయలు టిటిడీ ద్వారా నిధులు మంజూరుచేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రసాద్ మరియు రెడ్డిల సమక్షంలో ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ఆదేవిధంగా మహిళలు గ్రామంలో సమావేశం కావడానికి భవన నిర్మాణమునకు స్థలం కేటాయించారని ఎమ్మెల్యేకు వినతిని అందించారు. నేడు ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను నిరుపేదలకు ప్రవేస పెట్టి,సచివాలయాల ద్వారా అందిస్తున్నట్లు అయన పేర్కొన్నారు.అనంతరం గ్రామంలోని ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల నుండి సమస్యలపై వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమం నందు ఎస్ఐ వెంకటేశ్వర్లు,గ్రామ కార్యదర్శి శర్మ మరియు స్థానిక నాయకులు జె.కె.నరసింహమూర్తి, సర్పంచ్ తిప్పేస్వామి,పి.డి.నరసింహమూర్తి, ఆశా,అంగనవాడి వర్కర్లు పాల్గొన్నారు.

రాయలచెరువులో తాగునీటి సమస్య పరిష్కారం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, జూన్ 27 ప్రభాతవార్త

మండలంలోని రాయల చెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేతుల మీదుగా తాగునీటి బోరుబావి మోటర్‌ను స్విచ్ ఆన్ చేసి లాంచనంగా ప్రారంభించారు. చాలా కాలం నుండి చందన రైల్వేగేటుకాలనీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాలనీ, స్టేట్‌బ్యాంకు కాలనీ, కొట్టాలు, తదితర కాలనీల్లో తాగునీటి సమస్య వుండడంతో సర్పంచు తలారి అరుణ నాగేష్ పంచాయతీ తీర్మానం చేసి పంచాయతీ నిధులతో దేవుని మాన్యంలో ఒక బోరు, జిల్లా పరిషత్ ఉన్నత ప